రైతు భరోసాను రూ.15వేలు వానాకాలం పంటతో కలిపి జమ చేయాలి

వెంకటేశ్వర్లు

కోదాడ అర్బన్, జనవరి15 (ఆంధ్రప్రభ) : రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతాంగానికి రైతు భరోసా ఏటా ఎకరాకు రూ. 15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది కానీ రాష్ట్ర క్యాబినెట్ రూ 12 వేలు చెల్లిస్తామని నిర్ణయిం చడం అన్యాయమని తెలంగాణ రైతు సంఘం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, అన్నారు. రైతాంగ ఆత్మహత్యలకు కనీస మద్దతు ధర లభించక పోవడం, అప్పుల బారిన పడడం అని స్వామినాథన్ క మిషన్ గుర్తించిందనీ. రైతన్న ఆత్మహత్యలు అరికట్ట డానికి గత ప్రభుత్వం రైతు భరోసాను ప్రకటించిందనీ. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతాంగ ఓట్లు ఆకర్షించడానికి కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాకు ఏటా ఎకరాకు రూ 15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చిందనీ. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా వానాకాలం సీజన్ రైతు భరోసాకు ఎకరాకు రూ 7,500 ఇవ్వలేదనీ. ఇస్తారో లేదో స్పష్టత లేదు. అయితే రైతాంగం పంటలు సాగు చేయడానికి అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టారనీ. వానాకాలం సీజన్ అయిపోయి రాష్ట్రంలో యాసంగి పంటలు సాగవుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీ రూ.15 వేలుని కాదని రూ.12,000 ప్రకటించడం అన్యాయమ నీ,రాష్ట్ర క్యాబినెట్ పునర్ ఆలోచించి రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ. 15,000 అందించాలి. వానాకాలంలో రైతు భరోసా డబ్బులు రైతాంగం ఖాతాలో వేయాలి. ప్రభుత్వం తన ఆలోచన మార్చుకోకపోతే రైతాంగంలో వ్యతిరేకత పెరిగి జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని వెంకటేశ్వరరావు, తెలిపారు.

మహిళల ప్రతిభ గుర్తించేందుకు ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ ప్రవీణ్ కుమార్

మునగాల, జనవరి 15 (ఆంధ్రప్రభ) : మహిళల ప్రతిభ గుర్తించే విధంగా ముగ్గుల పోటీలు దోహదపడతాయని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సంక్రాంతి పండుగ సంధర్భంగా ఎస్సీ కాలనీలో అమ్మ నాన్న ఫౌండేషన్ కు చెందిన స్వర్గీయ రత్నమాల జ్ఞాపకార్థం సామాజిక సేవ కార్యకర్త, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం సైదులు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించడం మహిళల ఐక్యమత్యతకు ముగ్గులపోటీలు ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ శాఖమూడి అప్పారావు, లకుమారపు వరప్రసాద్, లకుమారపు నాగరాజు, తాడ్వాయి సింగల్ విండో చైర్మన్ తొగరు సీతారాములు, న్యాయ నిర్ణేతు లుగా పుష్పలత, పద్మావతి, సమత, ఉమా, యూత్ సభ్యులు జిల్లా నరేష్, రామయ్య, చికెన్ సెంటర్ జానీబాబు, ఎండి రషీద్, ఎల్ శ్రీనివాస్ (వాటర్), ఎల్ శ్రీనివాస్, గట్టు వెంకన్న, ఎల్ వెంకయ్య, రోడ్డు శ్రీనివాస్, కే ఏసు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు...

చిలుకూరు : సంక్రాంతి పండుగ సందర్భంగాగత మూడు రోజులుగా నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల కబడ్డీ పోటీలు మంగళవారం అర్ధరాత్రి ముగిసినాయి. ఈ పోటీలలో మొదటి బహుమతి కల్లూరు ద్వితీయ బహుమతి బరాఖతూడెం తృతీయ బహుమతి, నాల్గవ బహుమతి చిలుకూరు అయిదవ బహుమతి గణపవరం జట్టు, ఆరో బహుమతి చిలుకూరు కమిటీ టీమ్ విజయం సాధించారు. విజేతలకు నిర్వాహకులు, దాతలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వాహకులు కొండా ఉదయ్, కొండా వినయ్, ముక్కా నవీన్, అమరగాని లింగరాజు, ప్రభాకర్, సాయి. మనోహర్, నవీన్, అశోక్, సురేష్, శివ, రాజేష్ తదితరులు పాల్గొ న్నారు. ప్రశాంతంగా కబడ్డీ పోటీలను నిర్వహించిన నిర్వాహకులను గ్రామస్తులు అభినందించారు

బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

అధికారులకు సన్మానం

అధికారులను సన్మానిస్తున్న నాయకులు

నడిగూడెం : నడిగూడెం మండల బిజెపి అధ్యక్షులుగా ఎన్నికైన రామాపురం గ్రామానికి చెందిన బండారు వీరబాబు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నడిగూడెం తాసిల్దార్ సరిత ను ,ఎంపీడీవో ఎస్ డి ఇమామ్ లు ,ఎస్ఐపి అజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లుకు ఎస్ఐగా పదోన్నతి

కోదాడ అర్బన్ : కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న పులి వెంకటేశ్వర్లు ఎస్ఐ గా పదోన్నతి పొందారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఉన్నతాధికారులు ఎస్ఐగా ఉత్తర్వులు అందజేశారు. కోదాడ మండలం గుడిబండ కు చెందిన పులి వెంకటేశ్వర్లు పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ అంచలంచలుగా పదోన్నతులు పొంది ఎస్సైగా ఎదిగారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరు సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు పదోన్నతి రావడం ఎంతో ఆనందంగా ఉన్నదని ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా వెంకటేశ్వర్లు ఎస్సైగా పదోన్నతి పొందడం పట్ల పలువురు మిత్రులు బంధువులు పోలీసు శాఖ ఉద్యోగులు, ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, వెంకటేశ్వరులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

పూసోజు పద్మ ఎంపిక

మోతె, జనవరి 15(ఆంధ్రప్రభ) : సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రానికి చెందిన పూసోజు పన్మాతన కవయిత్రి తెలుగు కీర్తి జాతీయ పురస్కారానికి ఎంపిక అయ్యారు. ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితి సంస్థ శ్రీ శ్రీ కళావేదిఈ అవార్డులను ప్రధానం చేయనున్నట్లు ఆ సంస్థ సీఈవో కత్తిమండ ప్రతాప్ నుండి ఆహ్వానం అందినట్లు వారు తెలిపారు.శ్రీ శ్రీ కళా వేదిక . తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్ ఆధ్వర్యంలో ఈ నెల జనవరి 21వ.తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనీ విజయవాడలో శ్రీ కౌతా పూర్ణానంద విలాస్ కళావేదిక నందు జరగబోవు 143వ. సభలో నూతన కవయత్రి పూసోజు పద్మ మూడు దశాబ్దాలుగా సేవా రంగంలో మరియు సాహిత్య కళా రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి తెలుగు కీర్తి జాతీయ పురస్కారాన్ని ఎంపిక చేశారు.ఈ పురస్కారాన్నికిశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తి మండ ప్రతాప్ చేతుల మీదుగా అందుకోనున్నారు. ఈ పురస్కారాన్ని ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, ఈశ్వరి భూషణం కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

చిలుకూరు : మండలంలో సంక్రాంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ముందు వాకిల్లో రంగురంగుల రంగ వల్లులు దిద్ది గొబ్బెమ్మలను ఏర్పాటు చేశారు. హరిదాసు కీర్తనలు గంగిరెద్దులాటలు పతంగులతో పండుగను ఉల్లాసంగా ఉత్సాహంగా జరు పుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అభయాంజ నేయ స్వామి దేవాలయంలో చిలుకూరు గ్రామానికి చెందిన సీతా రామాంజనేయ భజన మండలి వారు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం అభయాం జనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి చిలుకూరు చెందిన కొడారుయల్లయ్య శ్రీనివాసరావు. ప్రసన్నలక్ష్మి దంపతులు, మొక్క లక్ష్మి, తాళ్లూరు వీరయ్య విజయలక్ష్మి, ఎడవల్లి శ్రీనివాస్ ధనలక్ష్మి దంపతులు ఆర్థిక సాయం అందజేసినట్లు చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, అర్చకులు చించాపట్టణం రజనీకాంత్ ఆచార్య తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు లక్ష్మయ్య చంద్రయ్య సమ్మిరెడ్డి వీరభద్రం శ్రీనివాసరావు లక్ష్మీ రోజా భవాని మంగమ్మ సుజాత పద్మ, పాల్గొన్నారు

నేడు అవేర్‌నెస్ కార్యక్రమం : ఎస్ఐ

నడిగూడెం : మండలంలోని సిరిపురం గ్రామ స్తులకు పోలీస్ శాఖ తరపున ఉదయం 11 గంటలకు సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం మన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగు తుందనీ, కావున సిరిపురం గ్రామస్తులందరూ , యువకులు అందరూ కచ్చితంగా ఈ అవేర్నెస్ ప్రోగ్రాంకి అందరూ హాజరు కావాలని ఎస్ఐ పి. అజయ్ కుమార్ కోరారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

మృతి చెందిన వీరయ్య

మునగాల : ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి ఒకరి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఆకుపాముల లో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన అనంతుల వీరయ్య (56) వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ తీగలు గమనించక ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య నలుగురు కుమార్తెలు ఉన్నారు.

రైతు భరోసాపై సమగ్ర సర్వే చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అంజనేయులు

మునగాల, జనవరి 15 (ఆంధ్రప్రభ) : రైతు భరోసాపై సమగ్ర సర్వే చెయ్యాలని తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు అన్నారు.తాసిల్దార్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో శిరీష ఆధ్వర్యంలో రైతు భరోసా పథకంపై శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఈనెల 20 వరకు రైతు భరోసా పథకం పై రెవిన్యూ గ్రామాల్లో సమగ్రంగా సర్వే చేసేందుకు అన్ని శాఖల అధికారులు సిద్ధం కావాలన్నారు.గణపవరం, కలకోవ, మాధవరం, రేపాల రెవెన్యూ గ్రామాల్లో సాగుకి యోగ్యం కానీ భూముల ను సర్వే చేసి గుర్తించాలని అధికారులకు ఆదేశిం చారు. పొలంలేని ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సర్వే గురించి గ్రామపంచాయతీ వారీగా రేపటినుండి 20వ తారీకు వరకు సర్వేబృందాలు పరిశీలన చేస్తారని ప్రజలు సహకరించాలని కోరారు. టీములవారీగా ఈ సర్వేలో పాల్గొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, మండల వ్యవసాయ అధికారి బి రాజు, మండల సర్వేయర్ సరిత, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచా యతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే నిర్లక్ష్యబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30 జనవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లింపవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942511453	బీమిశెట్టి శ్రీజ	తండ్రి బీమిశెట్టి	4-122, చింతలపాలెం గ్రామం పోస్ట్ మండలం నల్గొండ, సూర్యాపేట, తెలంగాణ- 508246	10-05-2024	82,010.19
2.	జూబ్లీహిల్స్	103942512976	మందడి ఉజ్వల్ రెడ్డి	తండ్రి భూపాల్ రెడ్డి	ఇం.నెం. 2-118, బొరగం నిదానపల్లె, రామన్నపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి, తెలంగాణ- 508113	11-09-2024	2,158,598.34
3.	జూబ్లీహిల్స్	103942512979	వంగల బి గౌడ్	తండ్రి వంగల	1-40, నెమిలి కల్వ, వలిగొండ మండలం, నల్గొండ, యాదాద్రి భువనగిరి, తెలంగాణ- 508112	11-09-2024	2,096,000.03

వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదైన ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్